GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
రి.నెం. 100/2020
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

సంపుటి : 6 | సంచిక : 45 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : అక్టోబర్-22-2024 | పేజీలు : 3

# బాధితుల విషయంలో మాత్రమే ఫ్రెండ్లీ

- తప్పు చేసిన వారిపట్ల కఠినం
- సీఎం రేవంత్ రెడ్డి
- పోలీస్ అమరులు కు నివాళులు



**టీ మీడియా,అక్టోబర్ 21,హైదరాబాద్ బ్యూరో :**
శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న వారి పట్లకఠినంగావ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పోలీసులకు చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన ఘటనను ఉటంకిస్తూ, ప్రజల్లో విబేధాలు సృష్టించాలన్న సంఘ వ్యతిరేక శక్తులచర్యలనునియంత్రించడంలో ప్రభుత్వం పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా గోషామహల్‌లో నిర్వహించిన ఫ్లాగ్ డే పరేడ్‌లో పాల్గొని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం అమర పోలీసు కుటుంబాలతో ప్రత్యేకంగా మాట్లాడారు.ఏ రాష్ట్రమైనా ప్రగతి పథంవైపు నడవాలంటే శాంతి భద్రతలు పరిరక్షణ అత్యంత కీలకమని చెప్పారు. శాంతి భద్రతలను కాపాడటంలో నిరంతరం శ్రమిస్తున్నందుకు తెలంగాణ పోలీసు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు తెలిపారు. తప్పు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. అలాగే ఎవరో తప్పు చేశారని, వాళ్లను తామే శిక్షిస్తామని కొందరు శాంతి భద్రతలను చేతుల్లోకి తీసుకుంటున్నారు. అలాంటి సందర్భాల్లో తప్పు చేసిన వారికి, చట్టాలను చేతుల్లోకి తీసుకుంటున్న వారికి మధ్య తేడా లేకుండా పోతుంది. తప్పు చేసే వారెవరైనా పోలీసులు కఠినంగావ్యవహరించాలి. శాంతి భద్రతలు, మత సామరస్యం కాపాడబడినప్పుడే మన పండుగలను గొప్పగా నిర్వహించుకోగలం.కొన్ని సందర్భాల్లో ఎలాంటి వసతి సౌకర్యాలు లేనప్పటికీ పోలీసులు హైదరాబాద్ నగరంలో మతసామరస్యాన్ని కాపాడటంలో ఎంతో శ్రమిస్తున్నారు. బాధితుల విషయంలో మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలే తప్ప క్రిమినల్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలి.పోలీసు కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారి వరకు విధి నిర్వహణలో ప్రమాదాలకు లోనైనప్పుడు, అమరులైనా లేదా అంగవైకల్యం చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం పెంచుతున్నాం. పోలీసు శాఖ, సిబ్బంది పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉంది. పోలీసులు ఆత్మగౌరవంతో బ్రతకాలి. మరొకరు చులకనగా మాట్లాడే అవకాశం ఇవ్వొద్దు. సమాజంలో అందరికీ రక్షణ కల్పించే పోలీసుల గురించి గొప్పగా మాట్లాడుకోవాలి. కొత్త కొత్త రూపాల్లో జరుగుతున్న నేరాలను అరికట్టడంలో గతంలో ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ తరహాలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసుకోవాలి.హోం గార్డు నుంచి డీజీపీ వరకు పోలీసు కుటుంబాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతోనే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, సైనిక్ స్కూల్ తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూలును ప్రారంభిస్తున్నాం. ఎలాంటి లోటురాకుండా పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తుకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుంది.






## అప్పుడు అలా...ఇప్పుడు ఇలా

- రుషికొండ భవనాలను పరిశీలించిన పవన్ కల్యాణ్

**టీ మీడియా, అక్టోబరు 21,విశాఖ :**
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రుషికొండపై ప్రత్యక్షమయ్యారు. రుషికొండపై నిర్మించిన భవనాలను ఆకస్మికంగా సందర్శించారు. విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా బారిన పడి ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించిన పవన్ కల్యాణ్.. తిరుగు ప్రయాణంలో ఋషికొండ భవనాలను సడన్ గా విజిట్ చేశారు. విశాఖ ఎంపీ భరత్, పలువురు ఎమ్మెల్యేలు పవన్ కళ్యాణ్ తో పాటు ఉన్నారు.



కాన్వాయ్ దిగిన పవన్ కళ్యాణ్.. ఋషికొండపై నిర్మించిన భవన సముదాయాలను పరిశీలించారు. కాలినడకన రుషికొండపై తిరిగారు. భవనాల ముందు నుంచి బీచ్ వ్యూ ను చూశారు. నేతలతో మాట్లాడి వివరాలను ఆరా తీశారు. అయితే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆకస్మిక పర్యటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతేడాది ఆగస్టులో.. విశాఖ పర్యటనలో భాగంగా ఋషికొండ ఎర్రమటి దిబ్బలు సందర్శనకు వెళ్లారు పవన్ కళ్యాణ్. ఆ సమయంలో రుషికొండపై అనుమతించకపోవడంతో.. రోడ్డుపై నుంచే కాన్వాయ్ పైకెక్కి భవనాలను చూశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిప్యూటీ సీఎం గా పదవి దక్కించుకున్న పవన్ కళ్యాణ్.. నేరుగా కాన్వాయ్ తోనే రుషికొండ పైకి వెళ్లారు. అప్పుడు అలా ఇప్పుడు ఇలా అంటూ చర్చించుకుంటున్నారు జనంఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. గడిచిన ఐదేళ్ల పంచాయతీల నిధులు దుర్వినియోగం చేశారంటూ మండిపడ్డారు. ఐదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క పని చేయలేదన్నారు. ఐదు వందల కోట్లకు పైగా ఖర్చుపెట్టి రుషికొండ ప్యాలెస్ కట్టారని.. ఆ డబ్బు మంచి నీటి కోసం పెట్టి ఉంటే నీళ్ల సమస్య తీరేదంటూ పవన్ పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాలను పరిశీలించిన పవన్ కళ్యాణ్.. అక్కడ పనిచేసే కార్మికులతో మాట్లాడారు. స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు.. బీచ్ వ్యూ ఫొటోలను తన ఫోన్ కెమెరాలో క్లిక్ మనిపించారు.

## లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలి..

- పత్తి రైతుకు మద్దతు ధర లభించేలా చర్యలు
- మంత్రితుమ్మల నాగేశ్వర రావు
- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



**టి మీడియా,అక్టోబర్ 21,ఖమ్మం రూరల్:**
రైతులు సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వాతావరణ సమస్యల కారణంగా పంటలలో తేమ ఉంటుందని, రైతులు ఓపికగా పంట ఆర బెట్టుకొని, తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేలా చూసుకోవాలని, అప్పుడే మనకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఉన్న తూకం నాణ్యతను తూనికలు, కొలతల అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని అన్నారు. అధిక వర్షాలు పడటంతో దిగుబడి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు కష్టాలలో ఉన్నారని, ప్రభుత్వం సిసిఐ ను అప్రమత్తం చేస్తూ రాష్ట్రంలో 44 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పండిన పత్తి పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.సీసీఐ అధికారులు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు పత్తి పంటకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే అధికంగా చెల్లిస్తేనే రైతులు పంట అమ్మాలని, ఇంటి దగ్గరే రైతులు పత్తి పంట ఆర బెట్టుకొని తీసుకుని రావాలని అన్నారు. పత్తి , మిర్చి పంటలు పండించే రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు దిశగా దృష్టి సారించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ సమస్యలు ఆయిల్ పామ్ పంటకు ఉండవని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయం చేసి నష్టపోయే కంటే లాభదాయక పంటలు, ఒకే భూమిలో రెండు, మూడు పంటలు పండించే దిశగా రైతులు ప్రయాణించాలని మంత్రి సూచించారు.ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ రైతులు పండించిన అన్ని రకాల పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సోయాబీన్, పెసర్లు, కందులు, మొక్క జొన్నలు వంటి పంటలు కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు మద్దతు ధర పొందే అంశంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి అన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఈ సంవత్సరం వరదల కారణంగా పంటలలో తేమ శాతం అధికంగా ఉండటం, రావాల్సిన పంట దిగుబడి తగ్గడం వంటి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. పత్తి పంట ఆరబెట్టుకొని తీసుకొని వస్తే ఖమ్మం జిల్లాలో ఉన్న 9 జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులలో ప్రైవేట్ వ్యాపారులు సైతం పత్తి కొనుగోలు చేస్తారని, అక్కడ మద్దతు ధర, కటింగ్ వంటి సమస్యలు ఉంటే సమాచారం అందించాలని, రైతులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. సీసీఐ తేమ శాతం అంశంలో రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నెంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా రైతులు పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల వివరాలు, తరుగు స్లిప్, చెల్లింపు స్థితి, సిసిఐ సెంటర్లలో వేచించే సమయం, కొనుగోలు వంటి అంశాలను తెలుసుకోవచ్చన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పత్తి మద్దతు ధర, రైతులకు సూచనలకు సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## బార్డర్ దాటితే.. బుక్

### మహారాష్ట్ర, ఝూర?ండ్ ల్లో ఎన్నికల నియమావళి

**టీ మీడియా, అక్టోబరు 21, హైదరాబాద్:**
తాజాగా మహారాష్ట్ర, ఝూర?ండ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 15న షెడ్యూల్ విడుదల చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికల నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చింది. దీంతో సరిహద్దుదాటే ప్రతి ప్రయాణికున్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు కూడా వెలిశాయి. దీంతో ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని కట్టడి చేసేందుకు ఎన్నికల సంఘం చర్యలను ప్రారంభించింది. అక్రమ మద్యం సరఫరాకు రెడ్ కార్డ్ చూపించింది. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్‌కు నలుమూలలా విస్తరించి ఉన్న మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలకు వెళ్లాలంటే ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాల్సిందే అంటున్నారు పోలీసులు. లేదు మా ఇష్టం వచ్చినట్టు బార్డర్ దాటుతామంటే కేసులు తప్పవంటున్నారు.
ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మహారాష్ట్రంతో సరిహద్దు బంధం పంచుకుంటున్న మంచిర్యాల, కుమురంభీం, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దు గ్రామాల్లో మహారాష్ట్ర పోలీసులు చెక్ పోస్టులు ఏర్పటు చేయగా.. అక్రమ మార్గంలో మద్యం, డబ్బు సరఫరా చేసే వారిపై నిఘా పెట్టారు. ఎన్నికల కోడ్లో భాగంగా 50 వేలకు పైన నగదు ఉంటే సరైన పత్రాలు చూపించాలని, లేదంటే

మిగతా 3లో..

## తొలి రోజు ప్రశాంతంగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష..

### పలువురు పరీక్షకు దూరం



**టీ మీడియా, అక్టోబరు 21, హైదరాబాద్:**
తెలంగాణలో తొలి రోజు నిర్వహించిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తొలిరోజు పరీక్షకు మొత్తం 31,383 మంది అభ్యర్థులు హాజరయ్యారు. సోమవారం మధ్యాహ్నం (అక్టోబరు 21వ తేదీన) అర్హత పరీక్ష అయిన జనరల్ ఇంగ్లిష్ పేపర్ నిర్వహించారు. అక్టోబర్ 27వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. ఒక్క నిమిషం నిబంధన అమలు చేయడంతో ఈ రోజు జరిగిన పరీక్షకు పలువురు అభ్యర్థులు దూరమయ్యారు. చాలా మంది ఆయా పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా రావడంతో గేట్లు మూసివేశారు. దీంతో వారంతా నిరాశతో వెనుదిరిగారు. మధ్యాహ్నం మధ్యాహ్నం 1.30 గంటల తరువాత కేంద్రంలోకి అనుమతించారు. 2 గంటల తర్వాత వచ్చిన పలువురు పరీక్షకు దూరమయ్యారు. సికింద్రాబాద్ పీజీ కళాశాలకు నిమిషం ఆలస్యం వచ్చిన అభ్యర్థిని పోలీసులు లోనికిపంపలేదు. దీంతో అతడు గోడదూకే ప్రయత్నం చేశాడు. అధికారులు గుర్తించి పోలీస్ స్టేషన్కు తరలించారు. కోఠి మహిళా కళాశాల పరీక్షా కేంద్రానికి 2 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఓ యువతిని సైతం అధికారులు లోపలికి అనుమతించలేదు. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమవగా.. సాయంత్రం 5 గంటల వరకు ఎలాంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగింది.పరీక్షలను వాయిదా వేయాలంటూ పలువురు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అన్ని కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు. పరీక్ష గది, చీఫ్ సూపరింటెండెంట్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తూ టీజీపీఎస్సీ కార్యాలయ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పర్యవేక్షణ చేశారు. హైదరాబాద్ జిల్లాలో 5,613 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. వారిలో కేవలం 4,896 మంది మాత్రమే హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 87.23 శాతం హాజరైనట్టు ఆర్డిఓ జైపాల్ రెడ్డి మీడియాకు తెలిపారు.కాగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 46 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా.. అన్ని చోట్ల ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా పరీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లో 8, రంగారెడ్డిలో 11, మేడ్చల్ జిల్లాలో 27 చొప్పున పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. నేడు ఇంగ్లిష్ పరీక్ష పూర్తికాగా ఇంకా 6 పేపర్లకు పరీక్షలు జరగాల్సి ఉంది. అక్టోబర్ 22వ తేదీన పేపర్ 1 జనరల్ ఎస్సే పరీక్ష, 23వ తేదీన పేపర్ 2 హిస్టరీ, కల్చర్, జాగ్రఫీ పరీక్ష, 24వ తేదీన పేపర్ 3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్, గవర్నెన్స్ పరీక్ష, 25న పేపర్ 4 ఎకానమీ, డెవలప్‌మెంట్ పరీక్ష, 26వ తేదీన పేపర్ 5 సైన్స్ అండ్ టెక్నాలజీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష, 27వ తేదీన పేపర్ 6 తెలంగాణ పోరాటం, రాష్ట్ర ఏర్పాటు పరీక్ష జరగనున్నాయి.

## మున్సిపాలిటీ ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసన

3లో..



## జూరాల ప్రాజెక్ట్ కి భారీ వరద 16 గేట్లు ఎత్తివేత

3లో..

# అమరుల త్యాగాలు చిరస్మరణీయం

● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**టీ మీడియా, అక్టోబర్ 21, వనపర్తి బ్యూరో :**
విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ పాల్గొన్ని వందనం స్వీకరించి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్అమరపోలీసు కుటుంబ సభ్యులు ,అధికారులు సిబ్బందితో కలిసి ల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించరు. శాలువాతో సన్మానించి చిరు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు. ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ మనం ఈ యొక్క సొసైటీలో శాంతియుతంగా ప్రశాంతంగా జీవిస్తున్నామంటే దానికి కారకులైనటువంటి బోర్డర్స్ లో పనిచేస్తున్నటువంటి సైనికులు గాని ,సొసైటీలో 24 గంటల పనిచేస్తున్నటువంటి పోలీసు వారే కారణం. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజవాత్, సాయుధ దళ అదనపు ఎస్పి, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిసిఆర్బి డిఎస్పి, వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, ఉన్నారు.

# స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, అక్టోబర్ 21, వనపర్తి బ్యూరో :**
నాగర్ కర్నూల్ జిల్లా తేజ కన్వెన్షన్ హాల్లో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5-00 గంటల వరకు యువతకు స్వయం ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమం ఉంటుంది అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. అక్టోబర్ 22న నాగర్ కర్నూల్ జిల్లా తేజ కన్వెన్షన్ హాల్ లో జరిగే ఔత్సాహిక పారిశ్రామికవేత్త,ఎం.ఎస్. యం.ఈ అవగాహన సదస్సును నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. మంగళవారంనాగర్ కర్నూలు జిల్లా తేజ కన్వెన్షన్ హాల్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం సంబంధించిన మూడు జిల్లాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, నూతన పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఒక మెగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .గద్వాల వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిపై అవగాహన కల్పించేందుకు ఎం.ఎస్.ఎం.ఈ, ఐ.పీ.ఓ, బ్యాంకింగ్ సంస్థలన్నింటినీ సమన్వయపరిచి యువతకు ఒక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే ఔత్సాహికులకు, శిక్షణ మొదలు రుణ సౌకర్యము అనుమతులు పొందుటకు అదేవిధంగా మార్కెటింగ్ ఏ విధంగా చేసుకోవాలి. అనే విషయాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని యువత సద్వినియోగం చేసుకొని తాము ఉపాధి పొందుతూ మరో పది మందికి ఉపాధి కల్పించాలని సదుద్దేశ్యంతో నాగర్ కర్నూలు జిల్లాలోనీ తేజా కన్వేషన్ హాల్లో లో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి తో పాటు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్లు, శాసన సభ్యులు సైతం పాల్గొనే ఈ అవగాహన సదస్సుకు జిల్లాలోని నిరుద్యోగ యువత హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు

**టీ మీడియా, అక్టోబరు 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా సోమవారం 9 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని నిరవధిక సమ్మె చేస్తున్న మున్సిపల్ సానిటేషన్, తదితర విభాగాల కార్మికులకు సిపిఐ, ఏఐటీయూసీ నేతలు మద్దతు పలికారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్, ఏ ఐ టి యు సీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. 9 నెలలు జీతాలు లేకుండా కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. ప్రతి నెల గడిచేందుకు నిత్యవసరాలు, ఆరోగ్యం, పిల్లల చదువులు తదితర అవసరాలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ప్రతినెల 1వ తేదీన్నే వేతనాలు చెల్లించాలన్నారు.

9 నెలలుగా జీతం అందకపోవడంపై సమ్మె చేస్తున్న 17 మంది కార్మికుల మధ్య చీలిక తేవటం సరికాదన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వారి పోరాటానికి చివరి వరకు అండగా ఉంటామన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీరామ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని ఆపాలి

● జిల్లా కలెక్టర్‌ను కోరిన గంధం పరంజ్యోతి



**టీ మీడియా, అక్టోబర్ 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 18 వ వార్డులో సర్వే నెంబర్ 518, 519 , 520, లో ప్లాట్ నెంబర్ 24, సైజు 30ఐ40.(133.3) గజాల స్థలంలో 20 సంవత్సరాల నుండి పాటు ఉండి ఇంటి నెంబర్ 30. 26-961, మునిసిపల్ కార్యాలయంగా నమోదుగా ఉండి నేటికి ఇంటి టాక్స్ కడుతున్నాను. పాతది అయినందున డిస్మెంటల్ చేశాము. అదే స్థలంలో ఐస్ క్రీమ్ రత్నయ్య అను వ్యక్తి ప్లాటు ప్లాటునం 23 అని డాక్యుమెంట్ చూయించి తనతో ఏ విధమైన డాక్యుమెంట్లు లేవు అయిన మునిసిల్ అధికారులకు తెలుప కుండా అనుమతి తీసుకోకుండా నిర్మాణము చేయు చున్నాడు. మునిసిపల్ కమీషనర్ కి వ్రాత పూర్యకంగా తెలిపిన కూడా నిర్మాణం చేయుచున్నాడు. డాక్యుమెంట్ లేకుండా నా స్థలంలో నిర్మాణం చేయుచున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు ఆదేశించాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించాడు. నా స్థలంలో అక్రమ నిర్మాణానికి ఆపి తనకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు.

# వైస్ ఛాన్సలర్ ను సన్మానించిన సారయ్య గౌడ్



**టీ మీడియా ,అక్టోబర్ 21,పెద్దపల్లి బ్యూరో :**
కాల్వశ్రీరాంపూర్మండలంలోని కునారం గ్రామానికి చెందిన దండ రాజిరెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వనశాఖ వైస్ ఛాన్స లర్ గా ప్రభుత్వం నియమించింది. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఉద్యానవన శాఖ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డిని హైదరాబాదులోని ఉద్యానవన శాఖ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ మండలంలోని జాఫరా?న్ పేట శివారులో కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం దండ రాజిరెడ్డి సహకారంతోనే ఏర్పాటు అయింది అన్నారు. అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే దివంగత గీట్ల ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈ ప్రాంతంలో వ్యవసాయ పరిశోధన ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డి, గీట్ల ముకుంద రెడ్డిలు 2007 అక్టోబర్ లో కునారంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రారంభించడం జరిగింది అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు వరిపై పరిశోధన జరిపిన వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎన్నో వరి వంగడాలను తయారుచేసి కునారం పరిశోధన కేంద్రం నుంచి విడుదల చేసిన వరి విత్తనాలు సన్న వరి విత్తనాలు, దొడ్డు వరి విత్తనాలు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్ర, కర్ణాటక పలు రాష్ట్రాలలో కూనారం వరి వంగడాలు రైతులకు అధిక మొత్తంలో దిగుబడి వస్తుంది అన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ఏర్పాటుకు గిట్ల ముకుంద రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన వైస్ ఛాన్సర్ దండ రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మార కిషోర్ వకీల్ , ముత్యం శంకర్ గౌడ్, దండ కొండల్ రెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వల్ల అమ్మాయిల లక్ష్యం శూన్యం




**టీ మీడియా, అక్టోబరు 21, వనపర్తి బ్యూరో :**
బాల్య వివాహాల కారణంగా అమ్మాయిలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిరోహించడంలో ఆటంకం ఏర్పడుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ చివరి వారం చైల్డ్ మ్యారేజ్ ప్రివేన్షన్ వీక్ గా పరిగనించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, డీసీపీఓ రాంబాబు, సంక్షేమ శాఖ సిబ్బంది భాస్కర్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్వేత



**టీ మీడియా,అక్టోబర్ 21,రామగుండం క్రైమ్:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలోని భీమారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్హెచ్ఓ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్వేత. ఈ సందర్భంగా ఎస్సై శ్వేత మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

## ఎస్‌బిఐ చైర్మన్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



**టీ మీడియా, అక్టోబర్ 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత గంజిలో వారి ఇంటి దగ్గర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. చల్ల శ్రీనివాసులు శెట్టి వనపర్తి వాసి ఆయన మొట్టమొదటిసారిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ గా నియామకం అయిన తర్వాత తన సొంత ప్రాంతానికి రావడం జరిగింది ఆయనకు బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి , రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ , మాజీ వైస్ చైర్మన్ బాసెట్టి శీను, కౌన్సిలర్ ఏ సీతారాములు, రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి అందరూ ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచాలు శాలువాలతో సన్మానించారు. వనపర్తి ప్రాంత వాసి ఇండియా చైర్మన్ అయినందుకు అందరు సంతోషం నిర్వహించారు. నిండు నూరేళ్లు సంతోషంగా ఉండి వారి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని మరి అదే విధంగా కేంద్రంలో ఉన్నతమైన పదవులు చేరుకోవాలని కోరడం జరిగింది.

## ఇంటింటి బీజేపీ సభ్యత్వాలు



**టీ మీడియా ,అక్టోబర్ 21, నర్వ:**
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో రోజు రోజు కు బీజేపీ ఇంటింటి సభ్యత్వాలు జోరందుకున్నాయి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణపేట జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి జిల్లా లో విస్తృతంగా పర్యటించి గ్రామ గ్రామాన ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపు మేరకు బీజేపీ శ్రేణులు సైతం ప్రతి గ్రామం లో ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరినీ బీజేపీ కుటుంబం లో భాగస్వామ్యం అయ్యేలా ప్రయత్నిస్తున్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త పార్టీ ఆదేశాల మేరకు తమ తమ బూత్ లలో సభ్యత్వాలు జోరుగా చేస్తూ పార్టీ బలోపేతానికి బీజేపీ సైన్యం కృషి చేస్తుంది. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఈ నెల 24 వ తేదీ వరకు వీలైనన్ని ఎక్కువ సభ్యత్వాలు చేయించి బీజేపీ కుటుంబాన్ని పెంచాలన్నారు సభ్యత్వ నమోదుకు కృషి చేస్తున్న బీజేపీ నాయకులకు కార్యకర్తలకు మరియు సభ్యత్వ నమోదుకు సహకరిస్తున్న ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం



**టీ మీడియా, అక్టోబర్ 21 ,ఆత్మకూరు :**
ఆత్మకూరు మండలం కేంద్రంలో ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీయడం జరిగింది. ఇట్టి ర్యాలీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, పారామెడికల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో ఇట్టి ర్యాలీ ఆత్మకూరు మండల కేంద్రంలోని జూరాల ఎక్స్ రోడ్ నుంచి మూలమల్ల ఎక్స్ రోడ్ వరకు విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి జోహార్లను అర్పించడం జరిగిందని ఆత్మకూరు పోలీస్ సిబ్బంది ఎస్సై నరేందర్, ఏఎస్సై బీచుపల్లి, హెడ్ కానిస్టేబుల్ బాలేశ్వర్ రెడ్డి, గుప్తా, మునీశ్వర్ రెడ్డి, వెంకటన్న గౌడ్, పోలీస్ కానిస్టేబుల్స్ ఫయాజ్, రాజేందర్, యుగంధర్, క్రాంతి, సురేందర్, రాములు, స్వర్ణలత పాల్గొనడం జరిగింది.

## ఆధార్ క్యాంపు వాయిదా : ఎంపీడీవో మహబూబ్ దౌలా..

**టీ మీడియా, అక్టోబర్ 21, మహానంది:**
ఆధార్ ప్రత్యేక నమోదు కార్యక్రమంను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మహానంది ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో ఈనెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించాల్సిన ఆధార్ ప్రత్యేక నమోదు కార్యక్రమం, లాగిన్ కలిగిన డిజిటల్ ఆపరేటర్లు లేనందున, తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. త్వరలో మళ్లీ రీ షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు.

# దేశ రక్షణ సంస్కృతి పరిరక్షణ ధ్యేయం

● ఆకట్టుకున్న ఆర్ఎస్ఎస్ పద సంచలన్



**టీ మీడియా, అక్టోబర్ 21, చిన్నచింతకుంట :**
ఆర్ఎస్ఎస్ స్థాపించి నూరు సంవత్సరాలు అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దేశ రక్షణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్రీయ స్వయంసేక్ పనిచేస్తుందని ఆర్ఎస్ఎస్ విభాగ ధర్మ జాగరణ ప్రముఖ మాలే లక్ష్మీకాంత్ అన్నారు. దేశంలో హిందూ సంస్కృతి సంప్రదాయాలపై దాడులు జరుగుతున్నాయని హిందువులందరూ సంఘటితం కావాలని ఆధునిక కాలంలో మానవజాతి మనుగడ కొరకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని, ఆర్ఎస్ఎస్ తో స్థాపించడం ముఖ్య లక్ష్యం హిందువులందరినీ ఏకం చేయడం, కులవర్గ మత ప్రాతిపదకులు లేకుండా అందరూ సమానమే అని చాటి చెప్పడం, ఈనాడు సనాతన ధర్మంపై దాడులు జరుగుతున్నాయని అందరూ సంఘటితంగా ఎదుర్కోవాలని మన సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇక్కడ కూడా ప్రతి గ్రామంలో శాఖలు ఏర్పాటు చేసి దేశ రక్షణ కొరకు అందరం ఏకం కావాలని ఆయన అన్నారు. అంతకుముందు గ్రామంలో పురవీధుల గుండా ఆర్ఎస్ఎస్ కర సేవకుల పద సంచలనం కొనసాగింది. అడుగడుగునా మహిళలు చిన్నారులు కర సేవకులపై పూల వర్షం కురిపించారు. కర సేవకుల విన్యాసాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యవాహ చింతకాయల శంకరయ్య ఖండ కార్యవాహ బాలకృష్ణతోపాటు పుర ప్రముఖులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామిని జలనివాసం



**టీ మీడియా, అక్టోబర్ 21, ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా శ్రీశ్రీశ్రీ అభయఆంజనేయస్వామి విగ్రహాన్ని జలనివాస కార్యక్రమం చేయడం జరిగింది. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో వేదమంత్రాలతో. ఇవ్వాళ జరిగిన అతి ముఖ్యమైన జలనివాస కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా జరిపించడానికి సహకరించిన అందరికీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి కమిటీ తరఫున ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు యువకులు, పెద్ద చిన్న, భేదాలు లేకుండా, ఐకమత్యంతో ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోష కరమైన విషయం. ఆ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారే స్వయంగా ముందు నిలబడి దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించి పాలు పంచుకోవాలని స్వామివారు కోరడం జరిగింది. శ్రీ అభయఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటాపురం చంద్రశేఖర్ రెడ్డి. వందనమ్మ దంపతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు శ్రీనివాసులు. శ్రీనివాస్ శెట్టి. ఆలయ అర్చకులు వెంకట్ రావు బంగారు సత్యం. బంగారు భాస్కర్. (ఉపతాసిల్దార్) శివశంకర్. శివానందరెడ్డి. %+%. వెంకటేష్ మచ్చేందర్ గౌడ్. నారాయణరెడ్డి. బోయ మాసన్న. వాసారెడ్డి. హుజూర్ రాములు. శ్రీనివాస్ రెడ్డి. మనోహర్ గౌడ్. గొల్ల కథలన్నా. కురువ సత్తన్న .బోయ ఖాజన్న. కురువ సాయన్న. జగన్మోహన్. వడ్ల సత్యన్న. గొల్ల రామకృష్ణ. బోయ శివ. అశోక్ నందా. గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**టీ మీడియా, అక్టోబరు 21, వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన బోయ ఎద్దుల నరసింహ అనారోగ్యంతో నిన్న ఉదయం మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి , ఏఐపీసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి వారి మృతికి సంతాపం తెలియచేయడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి.రాములు యాదవ్ చేతుల మీదగా వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు .రాములు యాదవ్,తాటిపాముల గ్రామ అధ్యక్షుడు బొయ్య కురుమన్న, ఎస్టీ సెల్ సూక్య నాయక్, రైతు కమిటీ సభ్యులు ఎల్ల స్వామి, గ్రామ ఉపాధ్యక్షులు ఆదేము వెంకటయ్య, మండల ఎస్సీ సెల్ రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదయ్య, గంధం, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యా,వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యం

● డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డ



**టీ మీడియా, అక్టోబర్ ,21, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత విద్యా,వైద్యం అందించాలన్న లక్ష్యంతో పాలనందిస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నా రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో నూతన భారతీయ జన ఔషదీ కేంద్రంను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రైవేట్ కంపెనీల ధరల కన్నా సగం ధరలకే ఔషదాలను(మందులను) ఔషదీ కేంద్రాలలో లభిస్తాయన్నారు. ప్రజలు ఔషద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో, పరిసరాలలో శుభ్రత పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది నిబద్ధత తో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి, ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో కాంగ్రెస్ నాగరాజు నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా,కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు చరణ్,ప్రభుత్వ ఆసుపత్రి ఏఓ శ్రీనివాసులు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గోదావరికి వరదపోటు

● చిక్కుకున్న ఇసుక కార్మికులు



**టీ మీడియా,అక్టోబర్ 21,మల్లాపూర్ :**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో ఒక్కసారిగా గోదావరికి వరద ఉధృతికి ట్రాక్టర్ లో ఇసుక నింపుతున్న కార్మికులు చిక్కుకుపోయారు. గోదావరి వరదనీరు ఎక్కువ రావడంతో లేబర్ తో కలిసి ఒడ్డుకు చేరిన డ్రైవర్ గోదావరి నదిలో ఇరుక్కుపోయిన ట్రాక్టర్ వదిలేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో గోదావరి నీటి ఉధృతి పెరగటంతో ఇసుక తీసుకురావటానికి వెళ్లిన వారు గోదావరిలో చిక్కుకుని ఒడ్డుకు చేరారు. వాల్గొండ శివారులోని గోదావరిలో ఇసుక తీసుకురావటానికి పలువురు లేబర్లు, డ్రైవర్ ట్రాక్టర్ తీసుకుని వెళ్లారు. ఇసుక నింపుతుండగా ఒక్కసారిగా గోదావరి నీటి ఉధృతి పెరిగింది, గోదావరి మధ్యలో ఉన్నవాళ్లు చాకచక్యంగా ఈత ఈదుతూ అతి కష్టంమీద ఒడ్డుకు చేరుకున్నారు. ఇసుక తీసుకురావడానికి వెళ్లిన ట్రాక్టర్ గోదావరిలో మునిగి పోయింది.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

● తహసిల్దార్ రమాదేవి..



**టీ మీడియా, అక్టోబర్ 21, మహానంది:**
మహానంది మండలంలోని గ్రామాల్లో భూ సమస్యల పరిష్కార కార్యక్రమం 22వ తేదీన నుంచి 29వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ పి.రమాదేవి పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. 2020 సంవత్సరం నుంచి 2024 వరకు చేపట్టిన భూ రీ సర్వేలో కొన్ని సమస్యలు వచ్చాయని, వాటిని పరిష్కారం చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి,ఆ సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారని పేర్కొన్నారు.. బసాపురంలో 22 , బొల్లవరం 23, గోపవరం 24, మసీదుపురం 25, నంది పల్లె 26, తిమ్మాపురం 29 తేదీల్లో గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తారు అన్నారు. ఈ గ్రామ సభల్లో రైతులు సమస్యలు తెలిపితే, 15 రోజుల్లో సమస్యల పరిష్కారం అవుతాయని, ప్రతి సమస్యకి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సమస్యలకు సంబంధించిన అన్ని రకాల ఫిర్యాదులు, ఈ గ్రామ సభలోనే అందజేయచ్చు అన్నారు. ఈ గ్రామ సభలో దరఖాస్తు ఇవ్వలేని వారు, తహసిల్దార్ కార్యాలయంలో 30వ తేదీ లోపు సమర్పించాల్సిందిగా తెలిపారు. రైతులందరూ భూ సమస్యల పరిష్కారానికి, గ్రామ సభలకు హాజరై సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా ఆమె కోరారు.

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకి సన్మానం

● మాదిగ ఉద్యోగుల సమైక్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీలు



**టీ మీడియా, అక్టోబరు 21, వనపర్తి బ్యూరో :**
2024 నీట్ లో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్ సీట్లు సాధించినటువంటి జె.అఖిల్ / గంగన్న గాంధీ మెడికల్ కాలేజ్ హైదరాబాద్, గద్వాల శశి కిరణ్/ జి.కృష్ణ వనపర్తి, బి.అక్షయ్/ బి వెంకటేష్ వనపర్తి, జె. వర్షిత/ జె.వెంకటేష్ వనపర్తి , డి.వికాస్/ డి. రాధాకృష్ణ వికారాబాద్, బి. కృతి / బి. రత్నం నిర్మల్ విద్యార్థిని విద్యార్థులను మాదిగ ఉద్యోగుల సమైక్య వనపర్తి జిల్లా కమిటీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమము మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేశపాగ కేశవులు , గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఎం.బి.బి.ఎస్ సీట్లు సాధించడం మాదిగ జాతి గర్వపడుతున్నదని ఈనాడు విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లు పొందడం ఆనాడు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా పొందుపరిచిన రిజర్వేషన్ల పుణ్యమే ఈనాటి ఫలితమని, అంబేద్కర్ జీవితాన్ని విద్యార్థులు చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గంధం భగవంతు, జిల్లా ప్రధాన కార్యదర్శ సివిన్ కుమార్, గద్దె రాంబాబు, అశోక్ కుమార్, జి.సి రత్నం ఎమ్మార్పీఎస్ నాయకులు పవన్ కళ్యాణ్ గోపాల్పేట మండల కన్వీనర్ శరత్ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏ డి ఏ. రాజశేఖర్



**టీ మీడియా, అక్టోబర్ 21, మహానంది:**
అకాల పెనుగాలులతో కూడిన వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను నంద్యాల ఎడిఎ రాజశేఖర్ పరిశీలించారు. సోమవారం మహానంది మండలంలో నందిపల్లె, బొల్లవరం గ్రామాల్లో నేల వాలిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాతకు జరిగిన అపార నష్టాన్ని ఎవరు పూడ్చలేరని పేర్కొన్నారు. మరో కొన్ని రోజులు పాటు తుఫాన్లు, పెనుగాలులు వీచే అవకాశం ఉందని రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పడిపోయిన వరి మొక్కలకు వెంటనే కట్టలు కట్టుకోవాలని సూచించారు. వరి పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే తీసివేయాలని, మొలకలు రాకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. గ్రామాల్లో జరిగిన పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. రైతులు పంటలు వేసిన ప్రారంభం నుంచే రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, కొన్ని సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారులు లక్ష్మీకాంత్, చంద్రశేఖర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నూతన బ్రాంచ్ కమిటీ పరిచయ కార్యక్రమం

- **పాల్గొన్న ఐ ఎన్ టీ యు సిసెక్రెటరీ శ్రీ జనక్ ప్రసాద్**



**టీ మీడియా, అక్టోబర్ 21,పెద్దపల్లి బ్యూరో :**
జియం ఆఫీస్ లో ఆర్జి–3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బ్రాంచ్ కమిటీ పరిచయ కార్యక్రమం లో పాల్గొన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ మరియు ఆర్జి–3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ సుధాకర్ రావు , ఏ పి ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్పత్తి , ఉత్పాదకత తో పాటు కార్మికుల సంక్షేమం కోసం అటూ యాజమాన్యం , ఇటు కార్మిక సంఘాల నాయకులు కలిసి సమన్వయంగా పని చేయాలని కార్మికుల మరియు కార్యకర్తల కృషి ఫలితంగఐ ఎన్ టియుసి ఆర్జీ–3 లో గెలిచిందని.కార్మికుల కోసం పని చేసే ప్రభుత్వము ఉందని , అటు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, మన ప్రాంత మంత్రి వర్యులు శ్రీ శ్రీధర్ బాబు ఎల్లపుడూ సింగరేణి అభ్యున్నతి , కార్మికుల సంక్షేమం కోసం పని చేసే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి ,తో పాటు నూతనంగా ఏర్పడ్డ బ్రాంచ్ కమిటీ , పిట్ కమిటీ నాయకులు , అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .



## పారిశుధ్య కార్మికులు మున్సిపాలిటీ ఎదుట నిరసన

**టీ మీడియా, అక్టోబర్ 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో గత తొమ్మిది నెలల నుండి వేతనాలు లేక పారిశుధ్య కార్మికులు మున్సిపాలిటీ ఎదుట సోమవారం సమ్మె చేస్తూ నిరసన తెలియజేశారు. 3 సంవత్సరాల క్రితం లంచాలు తీసుకొని తమను తాత్కాలిక ప్రాతిపదికన మున్సిపాలిటీలోని శానిటేషన్ సెక్షన్లో విధుల్లోకి తీసుకున్నారు. కానీ ఇప్పటివరకు ఎప్పుడూ కూడా సమయానికి జీతాలు చెల్లించలేదు అని అన్నారు. గతంలో కూడా జీతాల కోసం శానిటేషన్ అధికారికీ ప్రతి ఒక్కరం తలా 10 వేల చొప్పున లంచాలు ఇవ్వడం జరిగింది అని కార్మికులు తెలియజేశారు. మున్సిపల్ అధికారితో పాటు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎస్సీ కౌన్సిలర్ ఒకాయన కొత్త మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత మీ ఉద్యోగాలు పర్మినెంట్ చేయిస్తానని కార్మికులను తలా 20 వేల రూపాయల లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారని తెలిపారు. ఆయన అడిగిన లంచం ఇవ్వనందుకు శానిటేషన్ అధికారితో కుమ్మక్కై తమ వేతనాలు ఆలస్యం అయ్యేట్టు చేస్తున్నారని వాపోయారు. వనపర్తి మున్సిపాలిటీలో జరిగిన ఈ లంచాల అవినీతిపై సామాజిక కార్యకర్త ఒకరు కోర్టులో ఫిర్యాదు చేయగా లోక్ అదాలత్ లో కేసు నడుస్తుంది. దీనిపై జిల్లా కలెక్టర్ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని చెప్పారు. తొమ్మిది నెలల నుండి జీతాలు ఇవ్వకుండా ఆఫీస్ చుట్టూ కాళ్ళరిగేలా తిప్పుతూ మమ్మల్ని ముప్పతిప్పలు పెడుతున్నారు అని వాపోయారు. తమకు రావాల్సిన వేతనాలు ఇప్పించి, వివక్ష చూపకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్నా సమ్మెకు పలు రాజకీయ పార్టీల నేతలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి తమ మద్దతు ప్రకటించారు.




## జూరాల ప్రాజెక్ట్ కి భారీ వరద16 గేట్లు ఎత్తివేత

**టీ మీడియా, అక్టోబర్ 21, ఆత్మకూర్:**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జూరాల ప్రాజెక్టుకు వరద గంట గంటకు భారీగా పెరుగుతూనే ఉంది. దీంతో కృష్ణమ్మ నది ఉగ్రరూపంతో ఉరకలేస్తుంది.ఎగువన కురుస్తున్న భారీ వర్షలకు ఆల్మట్టి, నారాయణ పూర్ ప్రాజెక్ట్ ల నుండి 1,13,000 వేల వరద జూరాలకు వచ్చి చేరుతోంది. జూరాల ప్రాజెక్ట్ 16 గేట్లు ఎత్తివేసి 1,19,696 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం వైపు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది, జూరాల పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 కాగా, ప్రస్తుత నేటి సామర్థ్యం 8.969 పూర్తిస్థాయి నీటి మట్టం 318.516 గాను, ప్రస్తుత నీటిమట్టం 318.180 ఉంది.ఎగువ జూరాల జల విద్యుత్ కేంద్రంలో 5 యూనిట్స్ లో 195 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి.దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రంలో 6 యూనిట్స్ లో 240 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తినది తీరా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదివైపు వెళ్లొద్దని సూచించారు.





## జిఏం సంజీవ రెడ్డికి సన్మానం

**టీ మీడియా ,అక్టోబర్ 21,మంచిర్యాల బ్యూరో :**
సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా లో పనిచేస్తూ ఈ నెల రిటైర్ కాబోతున్న జనరల్ మేనేజర్ శ్రీ సంజీవ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘం ఐ ఎన్ టి యుసి ఫిట్ సెక్రటరీ మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో లిడిప్యూటీ జనరల్ సెక్రటరీ తిరుపతి రెడ్డిఅసిస్టెంట్స్ ఫిట్ సెక్రటరీ తిరుపతి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ఫిట్ సెక్రటరీ మహేందర్ మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటానని ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తె సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు రాబోయే కాలంలో కార్మికులకు ఐ ఎన్ టి యు సి తప్ప వేరే ఏ పార్టీ అండగా ఉండదని అందువల్ల కార్మికులు కొత్తగా వచ్చిన వారు ఇతర పార్టీలో చేరి వారికి ఏదయినా సమస్య ఉంటే ఆ సమస్య పరిష్కారానికి మేము గెలిపించుకున్న పార్టీ వారు మాకు ఎలాంటి సమస్య పరిష్కారానికి ముందుకు రావడం లేదని కొత్తగా వచ్చిన కార్మికులు చెప్పారని త్వరలో ఆర్కె న్యూ టెక్ లో భారీగా చేరికలు ఉంటాయని చెప్పారు.

## వాల్మీకి విగ్రహానికి సహకరించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, అక్టోబరు 21, వనపర్తి బ్యూరో:**
సోమవారం ప్రవేట్ కార్యాలయంలో విలేకరులతో వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కావాలి బాలస్వామి నాయుడు మాట్లాడుతూ బిఆర్ఎస్ లో ఉన్న వాల్మీకి నాయకులకు , సోదరులకు సూటి ప్రశ్న? మరి సంవత్సరం కిందట వివేకానంద చౌరస్తాలో భూమి పూజ జరిగింది కదా మరి విగ్రహం ఎందుకు పెట్టలేదు. ? వాల్మీకి బోయలు వాట్సాప్ గ్రూపులో పెట్టడం సరైన పద్ధతి కాదు క్యాబినెట్ హోదాలో ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, వ్యవసాయ శాఖ మంత్రి గా 9 ఏళ్ల పాటు కొనసాగిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విగ్రహాన్ని ఎందుకు ప్రతిష్టించలేకపోయారు.వాల్మీకులు అంటే గిట్టదా..? వాల్మీకి కులస్తులపై మాజీమంత్రి వివక్ష ప్రదర్శించారని అర్థమై కానట్టు ప్రవర్తిస్తున్నారా..? మీ అంతరాత్మలకే తెలుస్తుంది.9 నెలలలో ఎమ్మెల్యే స్థాయిలో మేఘరెడ్డి స్థలాన్ని కేటాయించి వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఇది వాస్తవం చరిత్ర.ముందుకొచ్చిన ఎమ్మెల్యే మెఘారెడ్డికి జై కొడదామా. వాల్మీకి బోయ కులస్తుల ఆత్మగౌరవానికి విలువనిచ్చి బోయ కులస్తుల ఆత్మబంధువునిగా నిలిచిన ఎమ్మెల్యే మెఘారెడ్డి, వాల్మీకి బోయ కులస్తులను వివక్షకు గురిచేసి అవమానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇది వాస్తవం మీరే ఎటువైపు ఉండాలో నిర్ణయం తీసుకోండి. ఇప్పటికైనా . బీఅర్ఎస్ లో ఉన్న నాయకులకు ,వాల్మీకి సోదరులకు సూటి మాట భజన కార్యక్రమాలు పక్కకి పెట్టేసి పార్టీలకు అతీతంగా రండి కలిసి కట్టుగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట నిర్మాణానికి కలిసి రండి అని బాలస్వామి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుసిరెడ్డి స్వామి, పట్టణ నాయకులు రాఘవేంద్ర, బలరాం, శేఖర్ , వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.



## వేతనాల కోసం మున్సిపాటీ కార్మికులు దీక్ష

- **మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**

**టీ మీడియా, అక్టోబరు 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపాలీటీలో మున్సిపల్ శానిటేషన్ కార్మికులుగా, వాటర్ వర్కర్స్,డ్రైవర్లు గా పనిచేస్తున్న 17మంది కార్మికులు 9 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికుల శిబిరాన్ని బి.ఆర్.ఎస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు సకాలములో చెల్లించకపోవడం దురదృష్టకరం అని అన్నారు.చేసిన పనికి వేతనాలు అడిగితే వారిలో చీలికతెచ్చి భయభ్రాంతులకు గురిచేయడం పద్ధతి కాదని అధికారులు, పాలకులు వెంటనే స్పందించి చర్చలు జరిపి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.బి.ఆర్.ఎస్ నాయకులు అందుబాటులో ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రెడ్డిని సంప్రదించగా వారిని దినసరి కూలీలుగా తీసుకున్నామని పనిచేసిన వారికి జీతాలు చెల్లించమని పైఅధికారులకు నివేదిక ఇచ్చామని నిర్ణయం తీసుకోవాల్సింది కమిషనర్ అన్నారు.కార్మికులతో చర్చలు జరిపి దీక్ష విరమింపజేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్. తిరుమల్,స్టార్.రహీమ్,సూర్యవంశపు.గిరి, యుగంధర్ రెడ్డి, వజ్రాల.రమేష్ ఉన్నారు.





## కొత్త షాపుల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి

**టీ మీడియా, అక్టోబర్ 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి కొత్త బస్టాండ్ లో నూతనంగా షాపులు ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చినటువంటి అనుమతిని ఆర్టీసీ డిపో వెంటనే ఉపసంహరించు కోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. అసలే అది చిన్న మొత్తంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో విచ్చలవిడిగా షాపులు ఏర్పాటు చేయడం వలన ప్రజలకు, బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులకు ఇబ్బందికరంగా తయారైంది. ప్రజలు రద్దీగా ఉండే ఏరియాలో టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు. గతంలో రోడ్డు విస్తరణ భాగంగా గోడలను తొలగిస్తే వాటిని ఆర్టీసీ అధికారులు రోడ్డు విస్తరణకి వ్యతిరేకంగా అడ్డుపడడం జరిగింది. ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని చెప్పిన ఈ రోజేమో కొత్తగా షాపులకు అనుమతి ఇవ్వడం వల్ల ప్రజలకు ఇంకా ఇబ్బందికరంగా ఉంటుంది. కావున వెంటనే ఉపసంహరించు కోవాలని ఆర్టీసీ డిపో అధికారులకి స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్లకు బస్సులు వచ్చే దారిలో రేకుల షెడ్డు వేయడం వలన బస్సులు లోపటికి వెళ్లడానికి ఇబ్బందికరంగా తయారైంది. డ్రైవర్ అదుపు తప్పితే రెప్ప పాటులో ప్రమాదం జరిగే పరిస్థితి ఉంటుంది. కాబట్టి వెంటనే అక్కడ రేకుల షెడ్డు ని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్లో కూర్చోవడానికి కుర్చీలు లేక బస్టాండ్ కు వచ్చే ప్రజలు ఎక్కువ కావడం వలన ఎండకు నిడబడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కావున అధికారులు ప్రజల సౌకర్యార్థం కూర్చోవడానికి కుర్చీలు, అదనంగా పక్కన కూర్చోవడానికి రేకుల షెడ్లు కూడా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. మరుగుదొడ్ల సరిగ్గా శుభ్రం చేయకపోవడం వలన బయట కూర్చుంటే దుర్వాసన వస్తుందని ప్రయాణికులు తెలిపారు. కావున ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.



## పోలీస్ స్టేషన్ ముందు బిజెపి ధర్నా

- **శ్రీధర్ రెడ్డి, కుటుంబానికి న్యాయం చేయాలి**

**టీ మీడియా ,అక్టోబర్ 21, చిన్నంబావి:**
చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి, హత్య జరిగి ఐదు నెలలు గడుస్తున్న బాధిత కుటుంబానికి న్యాయం జరగని సందర్భంగా బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యం లో సోమవారం నాడు చిన్నంబావి మండల పోలీసు స్టేషన్ ముందు ధర్నా కి దిగారు. విషయం తెలుసుకున్న డి.ఎస్.పి వెంకటేశ్వర్ రావు, పోలీస్ స్టేషన్ కు వచ్చి బీజేపీ నాయకులతో మాట్లాడారు. అనంతరం బీజేపీ నాయకులు ధర్నా విరమించారు. ఈ ధర్నా కార్యక్రమం లో బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు, పాల్గొని మాట్లాడుతూ మంత్రి పాలిస్తున్న నియోజకవర్గంలో వారి సొంత మండలంలో ఒక నాయకుని హత్య జరిగి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటికీ న్యాయం దక్కకపోవడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి, మరియు స్థానిక మంత్రి కీ సిగ్గు చేటని అన్నారు. ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు దోషులను పట్టుకోకపోవడం బాధకరమన్నారు. శ్రీధర్ రెడ్డి, కుటుంబానికి బీజేపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. అనంతరం న్యాయ స్పందన వెంటనే రావాలని డిమాండ్ చేశారు. 20 రోజులలోగా నిందితులను పట్టుకోకపోతే నియోజకవర్గ ప్రజలందరి తో కలసి ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎల్లేని తో పాటు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, బిజెపి పార్టీ మండల నాయకులు ధార సింగ్, గోపాల్ నాయుడు, బీజేవైఎం మండల యువ నాయకుడు జింకల కిరణ్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక

- **చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్**

**టీ మీడియా, అక్టోబర్ 21,వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం పల్గర్ చర్ల గ్రామంలో అంగన్వాడి కార్యకర్తల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామంలోని అధికారులు, గ్రామ పెద్దల భాగస్వామ్యం బాలలతో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బాలీశ్వరి మాట్లాడుతూ గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామంగా మార్చడం కోసం బాలల రక్షణ కమిటీ ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా, బాల బాలికలు తప్పనిసరిగా బడికి వెళ్లేలా, బాల కార్మికులు లేకుండా, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా వారి హక్కుల పరిరక్షణ కోసం కమిటి సభ్యులు కృషి చేయాలని కోరారు పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ కమిటీ వెంటనే స్పందించి దాని పరిష్కరించడానికి ప్రయత్నిస్తు సంభందిత అధికారులకు సమాచారం అందించాలని అందుకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందించాల న్నారు. లక్ష్మీనారాయణమ్మ ఐసీడిఎస్ సూపర్వైజర్, రాజేష్ కుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్, నాగరాజు పంచాయతీ కార్యదర్శి, పల్లె దవాఖాన డాక్టర్ శ్వేత, పాఠశాల ఉపాధ్యాయులు లోకయ్య, పాఠశాల విద్యార్థులు శివ ,పార్వతి, గణేష్, గ్రామ అంగన్వాడి కార్యకర్తలు సుగుణ, వరలక్ష్మి ,మత పెద్దలు నజీర్ , ఉషారాణి, రేణుక, జనార్ధన్, మల్లేష్, సురేష్, నరేష్, బాల చంద్రయ్య, ఈశ్వరయ్య ,వెంకటేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## చర్మ డప్పు కళాకారుల పరిరక్షణ సమితి

- **మండల అధ్యక్షుడిగా పందిటి కిషోర్ బాబు**

**టీ మీడియా, అక్టోబర్ 21 ,పెద్ద దోర్నాల :**
దోర్నాలమండలంలోని మాదిగ చర్మ డప్పు కళాకారుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం దోర్నాల లో ని స్థానిక శివసదనంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా వైస్ ప్రెసిడెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు నల్లూరి నాగయ్య పాల్గొని నూతన కమిటీని నియమించారు.ఈ సందర్భంగా దోర్నాల మండల అధ్యక్షుడిగా పందిటి కిషోర్ బాబు, వర్కింగ్ టీం అధ్యక్షులు మరియు ప్రకాశం జిల్లా అధ్యక్షుడుగా బండారి శ్యాము మాదిగను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నల్లూరి నాగయ్య మాట్లాడుతూ... మాదిగ చర్మకారులకు డప్పు కళాకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లు విడుదల చేసి బలోపేతం చేశారన్నారు. అలాగే మన ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు 2016 –17 మధ్యలో లీడ్ క్యాప్ చైర్మన్ గా ఉండి ముఖ్యమంత్రికి చెప్పి ఎన్నో పింఛన్లు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పందిటి కిషోర్ బాబు, బరిగెల ప్రసాదరావు కటికల రాజారత్నం,,ఎలకపాటి ఆశీర్వాదం, ఒంగేపురపు వెంగళరావు, కటికల శ్రీను, పందిటి అశోక్ కుమార్, కొండేపు జిన్ను, తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయ వేధింపులు అరికట్టాలి

- **సిఐటియు డిమాండ్**

**టి మీడియా,అక్టోబర్ 21,అన్నమయ్య జిల్లా :**
రైల్వే కోడూరులో నూతన కూటమి ప్రభుత్వం, ఫీల్డ్ అసిస్టెంట్లను, తొలగించి, తమ వారిని పెట్టుకోవాలని, రాజకీయ వేధింపులకు పాల్పడుతుందని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి పి.జాన్ ప్రసాద్, సోమవారం, సిఐటియు ఆఫీసులో విలేకరుల సమావేశంలోఆరోపించారు. రోజుకొక, ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని, తమ వారిని, పెట్టుకోవాలని, రోజురోజుకు, కూటమి నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, ప్రభుత్వాలు మారినప్పుడల్లా, ఉద్యోగం తొలగించడం, కొత్తవారిని పెట్టుకోవడం, రాజకీయ వేధింపులు చేయడం, సరైన కాదని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కోడూరు బుడుగుంట పల్లి దళిత మహిళా ఉద్యోగి,ఫీల్డ్ అసిస్టెంట్ పై ఎటువంటి అవినీతి కి పాల్పడకపోయినా, తొలగించాలని అధికార పార్టీ కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు, జిల్లా ఏపీ డి పై ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఇది చాలా ఆందోళన కరమైన విషయం అన్నారు. వారం రోజుల క్రితం, ఆకాశ రామన్న, ఉత్తరంపై, రాజంపేటఏపీ డి కూలీల సమక్షంలో, విచారణ జరిపారు అన్నారు. ఎవరు ఫిర్యాదు చేయలేదన్నారు. ఈ ఫీల్డ్ అసిస్టెంట్ కావాలని కోరారు, కొత్తవారిని ఎవరిని నియమించిన, అంగీకరించమని, తేల్చి చెప్పారు. ఉపాధి హామీ చట్టం, సిపిఎం, వామపక్ష పార్టీలు, పోరాట ఫలితం అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజకీయ కక్షలు ఉండవని, వేదింపులు ఉండవని ఓ పక్క ప్రకటిస్తే, కిందిస్థాయి నాయకులు, దానికి భిన్నంగా పనిచేస్తున్నారన్నారు, , ఓట్లు వేయలేదని, కక్ష సాధింపు ధోరణి మానుకోవాలన్నారు తెలిపారు. బుడుగుంట పల్లి, ఫీల్డ్ అసిస్టెంట్, తొలగింపు ఆలోచన, విరమించుకోకుంటే కూలీలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## బార్డర్ దాటితే.. బుక్

(మొదటిపేజీ తరువాయి...)
నగదు సీజ్ చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు సైతం బార్డర్ దాటితే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్, నాందేడ్, యావత్మాల్, గడ్చిరోలి జిల్లాలు తెలంగాణ రాష్ట్ర సరిహద్దున ఉండగా.. ఆ జిల్లాలన్నింటితో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు బంధం ఉంది. ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్, జైనథ్, బేల, తాంసి, ఇచ్చడో, తలమడుగు మండలాలతో మహారాష్ట్రలోని యావత్మాల్ , నాందేడ్, చంద్రపూర్ జిల్లాల్లోని మాండివ్వీ, బోరి, పిప్పల్ కోటి, పాంద్రకవడ ప్రాంతాలు సరిహద్దును పంచుకుంటున్నాయి.

## మహానందీశ్వరునికి పల్లకి ఉత్సవం

**టీ మీడియా, అక్టోబర్ 21, మహానంది:**
మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకి సేవను ఆలయ వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి, ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

